**S. దానియేల్ సంపత్ కుమార్**
**డోర్ నెం: 147, తిరునిలై కాలని,**
**విచూర్ పోస్ట్, చెన్నై-600103**




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260

**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

## “ఆది పాపము”

**(THE ORIGINAL SIN)**

## “ఆత్మ యొక్క శబ్దము”

**(THE VOICE OF THE SPIRIT)**

పలుకబడిన మాటయే మూలవిత్తనం

ఆత్మ సంఘములలో చెప్పుచున్న మాటను చెవిగలవాడు వినును గాక! ఈ మొదటి కాలపు ఆత్మ యొక్క మాటను వినకుండుట ఎంత విషాదకరము! అందుకు బదులుగా అది మానవుని మాటను వినెను. కాని దేవునికి వందనములు. చివరి కాలమున ఒక జనము పైకి లేచును. చివరి దినము యొక్క నిజమగు పెండ్లి కుమార్తె, ఆత్మ యొక్క స్వరమును వినును. పూర్తి చీకటి గల దినమున వెలుగు వచ్చును. పవిత్ర వాక్యము ద్వారా అది వచ్చును. మనము పెంతెకోస్తు యొక్క శక్తి యొద్దకు తిరిగి వచ్చెదము. ప్రభువగు యేసు క్రీస్తును మరల ఆహ్వానించుదుము. ఆమేన్.

* * *

# “ఆది పాపము”

## (THE ORIGINAL SIN)

# “ఆత్మ యొక్క శబ్దము”

## (THE VOICE OF THE SPIRIT)

**ప్రకటన 2:7** “చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినును గాక. జయించు వానికి దేవుని పరదైసులో ఉన్న జీవ వృక్ష ఫలములు భుజింప నిత్తును.”

“చెవి గలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినును గాక!” ఈ మాటలను లక్షలాది ప్రజలు వినుచు లేక చదువుచూ యుండ వచ్చును. కాని ఎందరు వాటిని జాగ్రత్తగా వినుచున్నారు? అది మనకు తెలియదు. చెవి గలవాడు సత్య వాక్యమును వినవలెనని ఆశించి ఆత్మ యొక్క మాటలను వినుటకు వేగిరపడుచు దేవుని యొక్క ఆత్మ వెలిగించబడును. వాక్యము వైపుకు నీవు నీ చెవిని తెరచిన యెడల దేవుని యొక్క ఆత్మ ఆ వాక్యమును నీ పట్ల వాస్తవమగునట్లుగా చేయును. అది ఆత్మ యొక్క కార్యము. నేను మీకు సత్యము బోధించ వచ్చును. కాని మీరు దానిని వినుటకు మీ చెవిని తెరువనిచో, దానిని చేర్చుకొనుటకు మీ హృదయమును విశాలపరచనిచో మీరు ఆ ప్రత్యక్షతను పొందలేరు.

ఇపుడు చూడండి. “ఆత్మ సంఘములతో” మాట్లాడుచున్నట్లుగా చెప్పబడినది. అది ఏక వచనము కాదు గాని బహు వచనము. ఆ స్థానిక ఎఫెసు సంఘమునకు లేదా మొదటి కాలమునకు మాత్రమే వ్రాయమని ఆత్మ యోహానుతో చెప్పలేదు. అది అన్ని సంఘ కాలములకు చెప్పబడినది. ఇది ప్రారంభ సంఘము. కాబట్టి ఇది ఆదికాండము వలె యున్నది. ఆది కాండములో ప్రారంభమయినదే వాక్యమంతటి లోను సత్యముగా కనబడును. చివరికది ప్రకటనలో అంతమగును. ఆ విధముగా

ఈ అపోస్తలుల కార్యముల గ్రంథములో ప్రారంభమైన ఈ సంఘము అన్ని కాలములకును నమూనాగా యున్నది. చివరకు లవొదికయ సంఘ కాలముతో సమాప్తమగు చున్నది. దానిని జాగ్రత్తగా గమనించుడి. ఇక్కడ జరుగుచున్నది కేవలము ఆరంభము మాత్రమేనని ప్రతి కాలము జాగ్రత్త పడవలసి యున్నది. నాటబడిన ఆ చిన్న మొక్క అన్ని కాలములలోను ఎదుగుచునే యున్నది. యేసు వచ్చు వరకు ప్రతి కాలమునకును, ప్రతి క్రైస్తవునకును ఒక వర్తమానము ఇక్కడున్నది. ఎందుకనగా ఆత్మ ఆ విధముగా మాట్లాడుచున్నది. ఆమేన్.

## వాగ్దానము చేయబడిన ప్రతిఫలము

ప్రకటన 2:7. ''జయించు వానికి దేవుని పరదైసులో ఉన్న జీవ వృక్ష ఫలములు భుజింపనిత్తును.'' అన్ని యుగములలోను జయించిన వారికి భవిష్యత్తులో ఇచ్చుటకు బహుమానము ఉన్నది. యుద్ధమునకు గాను చివరి కేక వినబడు చున్నది. ఆ తరువాత మన యుద్ధోపకరణములు విడచిపెట్టి దేవుని యొక్క పరదైసులో విశ్రాంతి పొందుదుము. సదాకాలము జీవ వృక్షమును భాగముగా కలిగి యందుము.

''జీవ వృక్షము.'' అది చాలా చక్కని అలంకార పదము కదా? ఆది కాండములో మూడుసార్లును, ప్రకటన గ్రంథములో మూడుసార్లును ఆ మాట వాడబడి యున్నది. ఆరు చోట్లను అదే వృక్షము గూర్చి చెప్పబడి, ఒక్క దానికి సాదృశ్యముగా యున్నది.

కాని జీవ వృక్షమనగా ఏమిటి? అసలు ముందుగా ఒక చెట్టు దేనికి అర్థమిచ్చునో మనము చూడవలెను. సంఖ్యా కాండము 24:6 ఇశ్రాయేలును బిలాము వర్ణించెను. ''యెహోవా నాటిన అగరు చెట్ల వలె ఉన్నారు.'' చెట్లు ఎక్కడయినా గాని వాక్యములో మానవులకు సూచనగా యున్నవి. కీర్తన. I కాబట్టి ఈ జీవ వృక్షము జీవము గల వ్యక్తిగా వున్నది. ఆయనే ప్రభువైన యేసు.

ఇపుడు ఏదెను తోట మధ్యలో రెండు వృక్షములు ఉన్నవి. ఒకటి జీవ వృక్షము. మరియొకటి మంచి, చెడ్డల తెలివినిచ్చు వృక్షము. జీవ వృక్షము వలన



ప్రతి మాటకు లోబడి జీవించునో లేదో అని పరిశోధింపబడెను. ఆ తరువాత సాతాను ఓడిపోయెను. ఎందుకనగా ఆయన ''ఈలాగు వ్రాయబడి యున్నది'' అని చెప్పి దానిని జీవించెను. ఆ దేవుని యొక్క మహోన్నత కళాఖండము దేవుని యొక్క మాటను ప్రతిభింబించి వానిని జయించెను. అప్పుడు ఈ బయలుపరచబడిన పరిపూర్ణుడు సిలువకు అప్పగించబడెను. పరిపూర్ణ బలి కొరకు దేవుని యొక్క పరిపూర్ణ గొర్రెపిల్లగా యుండెను. మ్రాను మీద ఆయన మరణము నొందు గాయములను పొందెను. ఆయన ద్వారాను, ఆయన వలనను జీవ వృక్షమును మనము భుజించగలుగు చున్నాము. ఉచితముగా ఇయ్యబడిన ఆ జీవము వలన మనము జయించ గలుగుచూ, దేవుని యొక్క వాక్యమును బయలుపరచగలుగు చున్నాము.

ఇపుడు ఈ దేవుని కుమారులు, ఆయన ద్వారానే జీవించు చున్నారు. వారికి దేవుని యొక్క పరదైసులోని భాగ్యము ఇవ్వబడినది. యేసు క్రీస్తు యొక్క నిరంతర సహవాసము దొరకు చున్నది. వారికి ఏ మాత్రమూ ఆయన నుండి ఇక ఎడబాటు ఉండదు. ఆయన వెళ్ళు చోటికి ఆయన పెండ్లి కుమార్తె వెళ్ళును. ఆయన తన సమస్తమును తన ప్రియ వధువుతో పంచుకొనును. అది ఒక ఉమ్మడి వారసత్వ సంబంధము. రహస్య సంగతులు బయలుపరచబడును. అంధకారములో నున్న సంగతులు వెలుగులోనికి తేబడును. మనము ఉన్నరీతిగానే తెలియబడుదుము. మనము ఆయన వలె యుందుము. ఇది జయించిన వాని యొక్క ఆధిక్యత. వారు గొర్రెపిల్ల రక్తమును బట్టియు, యేసు క్రీస్తు వాక్యము యొక్క సాక్ష్యమును బట్టియు జయించిరి.

ఆ దినము కొరకు ఎంతో మనము ఎదురు చూచుచున్నాము. వంకర మార్గము లన్నియును అపుడు తిన్నవిగా చేయబడును. మనము ఆయనతో కూడా యుందును. అంతము లేని కాలమది. ఆ దినము త్వరగా వచ్చును గాక! ఆయన వాక్యము వినుటకు మనము వేగిరపడుదుము గాక! ఆ విధముగా మనము ఆయన మహిమను పంచుకొను యోగ్యతను రుజువు పరచెదము గాక!

కాని దేవుడు తన స్వకీయులలో ఏ ఒక్కరినీ పోగొట్టుకొనడు. మరణము వచ్చినా గాని ఆయన వారిని భద్రపరచును. అంత్య దినమున వారిని లేపుదునని ఆయన వాగ్ధానము చేసెను.

## ముగింపు

"జయించు వానికి దేవుని పరదైసులో ఉన్న జీవ వృక్షపు ఫలములు భుజింప నిత్తును." ఇది ఎంత ఆశ్చర్యము కలిగించు ఆలోచన! ఏదెను తోటలో యున్న జీవ వృక్షమును ఎవరును సమీపించరాదు. ఎందుకనగా ఆదాము పడిపోయెను. ఇపుడది జయించు వానికి ఇవ్వబడెను. కావలి కాయుచున్న కెరూబు యొక్క అగ్నిజ్వాలతో నిండిన ఖడ్గము ఒరలో పెట్టబడినది. కాని అది ఒరలో పెట్టబడుటకు ముందుగా దాని యొక్క పదును వలన గొర్రెపిల్ల యొక్క రక్తము చిందించబడినది. ఇపుడది రక్తసిక్తమాయెను. ఈ సత్యమును గూర్చి కొంతసేపు మనము అధ్యయనము చేయవలెను. ఆదామునకు అతని తరువాత వారికి ఆ చెట్టును నిషేధించినను ఇప్పుడది మరల అనుమతించబడినది.

తన సృష్టియగు మానవునికి తన మాటలను వ్యక్తపరచలెననునదియే దేవుని యొక్క ఉద్దేశ్యము. ఆదికాండములో ఆదామునకు జీవవాక్యమియ్యబడెను. వాక్యము వలన జీవించిన జీవితము వాక్యము వ్యక్తపరచబడిన జీవితమే అయి యుండును. అది నిజము కాదా? కాని ఆదాము ఆ వాక్యము వలన జీవించెనా? లేదు. ఎందుకనగా అతడు ప్రతిమాట వలనను బ్రదుక వలెను. కాని ప్రతిమాటను అతడు గైకొనుటలో విఫలుడయ్యెను. ఆ తరువాత మోషే లేచెను. అతడు ఎంత గొప్ప శక్తి గల మనుష్యుడో మీరెరుగుదురు. అతడు కూడా ప్రతి మాట వలనను జీవించ వలసి యున్నాడు. ఆ ప్రవక్త రాబోవుచున్న మహా ప్రవక్తకు మాదిరిగా యున్నాడు. వాక్యమునకు లోబడక కోపము చెందెను. దావీదు ఇశ్రాయేలునకు మహారాజు. దేవునికి ఇష్టానుసారియగు మనుష్యుడు. అతడు వ్యభిచారము వలన చెడిపోయెను. శోధనకు గురి అయ్యెను. కాని చివరకు కాలము సంపూర్ణమై నపుడు ఒకరు వచ్చిరి. ఆయనే శిరస్సగు యేసు. ఆయన దేవుని యొక్క నోట నుండి వచ్చు



మానవుడు జీవించ వలెను. మరొక వృక్షమును అతడు తాకరాదు. తాకిన యెడల అతడు మరణించును. అయినను మానవుడు ఆ మరొక వృక్షములో పాలు పొందెను. అతడు చేసిన ఆ పాపము ద్వారా మరణము ప్రవేశించెను. దేవుని యొద్ద నుండి అతనికి ఎడబాటు కలిగెను.

ఆ ఏదెను తోటలో యున్న చెట్టును చూడుడి. అది జీవమునకు మూలమై యున్నది. అదియే ప్రభువైన యేసు. యోహాను సువార్త ఆరవ అధ్యాయము నుండి ఎనిమిదవ అధ్యాయము వరకు యేసు తానే నిత్య జీవమునకు మూలమని, పరలోకము నుండి దిగి వచ్చిన జీవాహారామును నేనే అని పలికెను. ఆయన తనను అర్పించుకొనుటను గూర్చి చెప్పుచూ, ఆయనను తినువాడు ఎన్నడునూ మరణించడని చెప్పెను. అబ్రహాము తనకు తెలియునని అబ్రహామునకు ముందే తానుండెనని ఆయన చెప్పెను. ఆయనే స్వయంగా జీవ జలమును ఇచ్చెదననియు, ఆ జీవ జలము త్రాగిన వాడెన్నడును దప్పిగొనక నిత్యమూ జీవించునని ఆయన చెప్పెను. తానే "ఆ గొప్ప ఉన్నవాడను" అని ఆయన చెప్పెను. ఆయనే జీవాహారము. జీవపు ఊట, నిత్యుడు, జీవ వృక్షమునై ఆ ఏదెను తోట మధ్యలో అప్పుడుండెను. దేవుని యొక్క పరదైసు మధ్యలో కూడా ఆయనే ఉండును.

ఆ ఏదెను తోటలోని రెండు వృక్షములు ఆ మిగిలిన చెట్ల వలె మరో రెండు చెట్లని ఎందరో అనుకొందురు. కాని ఇది సరయైన అభిప్రాయము కాదని బాగుగా అధ్యయనము చేసిన వారికి తెలియును. అన్ని చెట్ల మొదళ్ళ యొద్దకు గొడ్డలి యుంచబడినదని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పెను. అతడు కేవలము చెట్లను దృష్టిలో ఉంచుకొని ఆలాగు మాట్లాడలేదు, గాని ఆత్మ సంబంధమగు సూత్రములను అన్వయించు చున్నాడు. I యోహాను 5:11 లో ఇట్లున్నది. "ఆ సాక్ష్యమేదనగా – దేవుడు మనకు నిత్య జీవమును దయ చేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది." యోహాను 5:40 లో యేసు చెప్పెను. "మీకు జీవము కలుగునట్లు మీరు నా యొద్దకు రానొల్లరు." ఆ విధముగా ఆ సాక్ష్యము, దేవుని యొక్క వాక్యము తేటగా తెలియచేయుచున్నది. జీవము అనగా నిత్య జీవము కుమారుని యందున్నది. మరెచ్చటను లేదు. I యోహాను 5:12; "దేవుని కుమారుని అంగీకరించు

వాడు జీవము గలవాడు. దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవము లేనివాడే.'' సాక్ష్యము మారదు. దానికేమియూ చేర్చబడదు. దాని నుండి ఏమియూ తీసివేయ బడదు. కుమారుని యందు జీవము గలదు అనునది సాక్ష్యము. కాబట్టి ఏదెను తోట యందున్న వృక్షము యేసే.

జీవ వృక్షము ఒక వ్యక్తియైనప్పుడు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము కూడా ఒక వ్యక్తియై యుండవలెను. మరొకటిగా ఉండదు. ఆ విధముగా నీతిమంతుడు మరియు దుష్టుడు ఆ ఏదెను తోటలో ఒకరి ప్రక్కను ఒకరు నిలుచొని యున్నారు. యెహెజ్కేలు 28:13. ''నీవు (సాతాను) దేవుని యొక్క ఏదెను తోటలో యుంటివి.''

సర్ప సంతానము యొక్క నిజ ప్రత్యక్షతను యిక్కడ మనము చూడగలము. ఏదెను తోటలో నిజముగా అదియే జరిగినది. హవ్వ సర్పము వలన మోసపుచ్చ బడెనని వాక్యము చెప్పుచున్నది. ఆమె వాస్తవముగా సర్పము చేత చెడుపబడినది. ఆది కాండము 3:1 లో ఇట్లున్నది : ''ప్రభువగు యెహోవా సృజించిన భూజంతువు లన్నింటిలోను సర్పము బహు యుక్తి గలదై యుండెను.'' ఈ జంతువు దాదాపుగా మానవుని వలె యుండెను. (అయినను అది జంతువే) అది మాట్లాడగలదు. వాదించ గలదు. అది ఒక చక్కని జంతువై, చింపాంజీకి, మానవునికి మధ్య రూపము గలిగి, మానవుని వలె సమీపమగు పోలికలో యుండెను. వాని యొక్క బీజము స్త్రీ అండముతో కలిసి పోయి, ఆమె గర్భము ధరించుటకు అవకాశమున్నది. అది జరిగి నపుడు దేవుడు సర్పమును శపించెను. సర్పము యొక్క శరీరములోని ప్రతి ఎముకను ఆయన మార్చి వేసెను. అది పాము వలె నేలను ప్రాకసాగెను. సైన్సు ఎన్నో విధములుగా ప్రయత్నములు చేసినను ఆ తప్పిపోయిన గొలుసును కనుగొనలేకపోయినది. దాని విషయము దేవునికి మాత్రము తెలియును. మానవుడు తెలివైన వాడు. మానవుడు జంతువుతో సాంగత్యము చేయగలడనియు అందు మూలముగా పరిణామము వచ్చుననియు చెప్పబడినది. పరిణామ మనునది ఏదియూ లేదు. కాని మానవుడును మరియు జంతువును మిశ్రమ మాయెను. దేవుడు మరుగు చేసిన మర్మములలో ఇది ఒకటై ఇప్పుడది ప్రత్యక్షపరచబడి యున్నది. ఏదెను తోట మధ్యలో ఎప్పుడో అది జరిగెను. హవ్వ జీవమును కాలదన్ని మరణమును కోరుకొనెను.



బుద్ధిహీనులు కావద్దు. క్రీ. శ 170 లో అది నాశనము కాక ముందు ఎఫెసీ సంఘ కాలమునకు అదే జరిగెను.

ఆ చెట్టు దేనిని ఉత్పత్తి చేసినది? తెలివినిచ్చు చెట్టు మరణమును ఉత్పత్తి చేసినది. కయీను తన సోదరుడగు హేబెలును చంపెను. దుష్టుడు నీతిమంతుని చంపెను. ఒక మాదిరిగా అది ఉన్నది. ప్రవక్తల ద్వారా పలుకబడినట్లుగా అన్ని సంగతులు చక్కదిద్దబడు వరకు ఆ మాదిరి వచ్చుచునే ఉండును.

తెలివినిచ్చు వృక్షము వలన వివేకము గల మనుష్యులు వచ్చిరి. గొప్ప పేరు పొందిన మనుష్యులు జన్మించిరి. కాని వారి యొక్క మార్గములు మరణ మార్గములు. దేవుని యొక్క ప్రజలు సామాన్యులై ఆత్మ సంబంధమగు మనస్సు గలవారు. దేవుని మీద ఆనుకొని, ప్రకృతిని ఆధారము చేసికొని భూమిని దున్ను చుండిరి. సంపద కంటె ఎక్కువగా సత్యము మీద ఆధారపడి యుండిరి. సర్పము యొక్క సంతానము అద్భుతమగు వాణిజ్యమును, ఆశ్చర్యకరమగు సాధనములను కనిపెట్టిరి. కాని వాటి వలన మరణము వచ్చెను. వారి యొక్క తుపాకీ మందు మరియు అణుబాంబులు యుద్ధములో మానవులను చంపు చున్నవి. శాంతి సమయములో వారి యంత్ర సాధనములగు కార్లు మనుష్యులను చంపుచున్నవి. యుద్ధ సామాగ్రి వలన చంపబడిన వారి కంటె శాంతి సమయములో వీటి ద్వారా చంపబడిన వారే ఎక్కువగా నున్నారు. వారి యొక్క అన్వేషణల ఫలితము మరణము మరియు నాశనము.

కాని వారు మతభక్తి గలవారు. వారు దేవుని నమ్ముదురు. వారు తమ తండ్రియగు అపవాది వలెను, తమ మూల పురుషుడగు కయీను వలెను ఉన్నారు. వారిరువును దేవుని యందు విశ్వాసముంచిరి. వారు సంఘమునకు వెళ్ళుదురు. గోధుమలతో గురుగులు ఏకమయినట్లుగానే వారు నీతిమంతులతో మిశ్రమమగు చున్నారు. ఆ విధముగా చేసి వారు చెడిన, ఒక నికోలాయితు మతమును ఉత్పత్తి చేసిరి. కయీను హేబెలును చంపినట్లుగానే, వారు దేవుని యొక్క సంతానమును నాశనము చేయుటకు సర్వ ప్రయత్నములు చేయుచూ తమ విషమును వెళ్ళగ్రక్కు చున్నారు. వారి కన్నుల యెదట దేవుని భయము లేదు.

వివరణ వలెనె అది యున్నది. అత్యధిక కోరికను చెడు పట్ల కలిగించు వ్యక్తిత్వమును పాములో చూడగలము.

దాదాపుగా ప్రపంచమంతటి యందున్న ఆ యా సంస్కృతి లోని తెగల వారు పామును ఆరాధించుట తరచుగా చూతుము. లైంగికత్వమునకు దానిని జోడించి పూజించెదరు. లైంగికత్వమును గూర్చి అధ్యయనము చేసినపుడు చాలా సందర్భములలో ఈ సత్యము బయటపడును. ఈ జనులు దానిని ఎక్కడ నుండి నేర్చుకొనిరో తెలిసికొనగోరుచున్నాను. వారు చదువు లేని వారు. ఎన్నడును బైబిలు చదువ లేదు. జల ప్రళయమును గూర్చిన గాథ ప్రపంచమంతయు తెలియును. ఆ విధముగానే ఈ మానవుని పతనము గూర్చియు తెలియును. ఏదెను తోటలో ఏమి జరిగినదో వారికి తెలియును.

ఇప్పుడిచ్చట ఎవరయినా నన్ను ఈలాగు ప్రశ్నించ వచ్చును. సర్పము వచ్చును గనుక జాగ్రత్తగా యుండుమని హవ్వతో దేవుడు చెప్పెనా లేక సర్పమే ఆమెను వంచించెనా? ఇపుడు వినండి. జరుగబోవు దానిని గూర్చి దేవుడు ఏమియూ చెప్పనవసరము లేదు. ఆ గాథ యొక్క మూలాంశమును తెలిసికొనుడి. ఆయన వాక్కును ఇచ్చెను. తెలివితేటలలో పాలు పొందమని ఆయనెప్పుడు చెప్పలేదు. జీవములో పాలు పొందమని చెప్పెను. దేవుని యొక్క వాక్యమే జీవము. దేవుని యొక్క వాక్యమునకు చెందనిది ఏదయినా గాని మరణమే. ఆమె ‘‘ఒక్క’’ మాటను మార్చుటకు అనుమతించెను. ఆ వెంటనే సాతాను ఆమెను వంచించెను. ‘‘నీవు తినలేని వాటిని, ఎక్కువ ఫలములను తెంప వద్దని’’ దేవుడు చెప్పగలడు. సాతాను ఇట్లు చెప్పగలదు, ‘‘చూడు. అది పూర్తిగా సత్యమే. నీవు చాలా తెంపినట్లయితే అవి క్రుళ్ళిపోవును. కాని ఫలములను చెడకుండా నిలువచేయు విధానము ఇచ్చటున్నది. కాబట్టి నీవు కోరినవన్నియూ నీవు తెంపుకొన వచ్చును. కాబట్టి నీవు ఒకే సమయములో నీ ఇష్టమును, దేవుని ఇష్టమును కూడా జరిగించుకొన వచ్చును.’’ చూడండి. అపవాది సరిగ్గా అక్కడే ఆమెను పట్టుకొనినది. ధర్మ శాస్త్రములో ఒక్క దానిని తప్పిపోయినను ధర్మ శాస్త్రమంతయు తప్పిపోయినట్లే. ఆ వాక్యముతో మీరు



ఏదెను తోటలో దేవుడు వారితో ఏమి చెప్పెనో గమనించండి. ఆదికాండము 3:15. ‘‘నీకును, స్త్రీకిని, నీ సంతానమునకును, ఆమె సంతానమునకును వైరము కలుగ జేసెదను. అది నిన్ను తల మీద కొట్టును. నీవు దానిని మడిమ మీద కొట్టుదువని’’ చెప్పెను. మనము వాక్యమును తీసికొనవలసి యున్నది. స్త్రీకి ఒక సంతానమున్నప్పుడు, సర్పమునకు కూడా తప్పకుండా ఒక సంతానము ఉండవలసి యున్నది. స్త్రీ యొక్క సంతానము పురుషని మూలముగా కలిగినట్లే సర్పము యొక్క సంతానమును కలిగి యుండవలసి యున్నది. మానవ బీజము మూలముగా సంతానము కలిగినట్లే. మరో పురుష బీజము వలన సంతానము కలిగి యుండెను. కాని క్రీస్తు స్త్రీ సంతానమై, మనుష్యుని మూలముగా కాక దేవుని మూలముగా జన్మించెను. సర్పము యొక్క శిరస్సును చితుకగొట్టును అనునది ఒక ప్రవచనము. సిలువ యొద్ద క్రీస్తు సాతానును ఏమి చేయునో అక్కడ ముందే చెప్పబడినది. క్రీస్తు ఆ సిలువ యొద్ద సాతాను యొక్క తలను చితుకగొట్టెను. ప్రభువు యొక్క మడిమెను (మార్గమును) సాతాను కొట్టనై యుండెను.

ఈ వాక్య భాగము ఒక ప్రత్యక్షతయై యున్నది. సర్పము యొక్క సంతానము అక్కరాలా భూమి మీద విత్తబడి యున్నది. లూకా 1:26-35 లో మీరు చూచినప్పుడు, మానవ బీజముతో సంబంధము లేకుండా స్త్రీ యొక్క సంతానము ఎట్లు వచ్చెనో మనము చూడగలము. ‘‘ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపు అను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవుని చేత పంపబడెను.’’ ఆ కన్యక పేరు మరియ. ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి – ‘‘దయా ప్రాప్తురాలా నీకు శుభము; ప్రభువు నీకు తోడై యున్నాడని’’ చెప్పెను. ఆమె ఆ మాటకు బహుగా తొందరబడి – ఈ శుభ వచనమేమిటో యని ఆలోచించు చుండగా దూత – ‘‘మరియా భయపడకుము. దేవుని వలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు

ఏలును. ఆయన రాజ్యము అంతము లేనిదై యుండును" అని ఆమెతో చెప్పెను. అందుకు మరియ "నేను పురుషుని ఎరుగనిదాననే. ఇదేలాగు జరుగునని" దూతతో అనగా, దూత – "పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ము కొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును." దేవుడే స్వయంగా తన్ను పుట్టించుకొనుటను ఈ స్త్రీ సంతానములో మనము చూడగలము. ఆయన శరీరధారిగా వచ్చెను. కాబట్టి సర్పము యొక్క సంతానము కూడా వాస్తవమే. మానవ జాతిలో తన సంతానమును కూడా తాను ఏర్పరచుకొనగల మార్గమున్నదని సాతాను ఎరిగి యున్నాడు. కాని దేవుని వలె సాతాను తన్ను తాను బయలుపరచుకొనుట అసాధ్యము. (ఎందుకనగా అతడు ఆత్మ స్వరూపిగా సృజింపబడెను) కాబట్టి వాడు తన సంతానమును ఎట్లు రూపొందించెనో మనము ఆదికాండములో చూడగలము. మానవ జాతిలోనికి వాడెట్లు చొచ్చుకొని వచ్చెనో, ఎట్లు ప్రవేశించెనో మనము చూడ గలము. సాతానును "సర్పము" అని పిలచుట మనము గమనించ వలెను. మానవ జాతి లోనికి వాడు ఎట్లు చొచ్చుకొని వచ్చెనో, వాడు తన సంతానమును ఎట్లు తీసికొని వచ్చెనో మనము మాట్లాడుకొనుచున్నాము.

హవ్వను ఆదాము శరీర సంబంధముగా అవగాహన చేసికొనక ముందే సర్పము అవగాహన చేసికొనినది. దాని మూలముగా జన్మించిన వాడు కయీను. కయీను దుష్టుని సంబంధి. (వాని వలన పుట్టిన వాడు) I యోహాను 3:12 ఒక్క చోటనైనను ఆదామును దుష్టుని సంబంధి అని పిలువలేదు. మరో చోట ఆదాము దేవుని కుమారుడనియు యోహానులో నున్న పరిశుద్ధాత్మ పిలిచెను. (కయీనుకు అతడు తండ్రి అయిన యెడల దుష్టుడే అగును కదా?) కాని అతడు దేవునిచే సృజింపబడెను. లూకా 3:38 కయీను తన తండ్రి వంటి గుణములనే కలిగి యుండెను. మరణమును తెచ్చిన హంతకుడు. అతడు సర్వశక్తుడగు దేవునిని కలిసికొని నపుడు కూడా దేవుని ఎదిరించెను. ఆదికాండము 4:5,9,13,14 చూచిన అతడు మానవ లక్షణములు లేనివానిగా మనము చూడగలము. దేవుని సాతాను ఎదిరించిన దానికంటె ఎక్కువగా ఇతడు ఎదిరించినట్లు మనము లేఖనములో కనుగొందుము. "కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి



ఆపాదించుట లేదు. ఆది కాండము 4:25 లో చూడండి. కయీను చంపిన హేబెలునకు ప్రతిగా దేవుడు నాకు మరియొక సంతానమును నియమించెననుకొని అతనికి షేతు అను పేరు పెట్టెను. దేవుడు తనకు మరియొక సంతానమును ఇచ్చెనని ఆమె చెప్పలేదు – అలాగయితే క్రీస్తు అయి యుండును. ఎందుకనగా దేవుని ద్వారా ఆయన అనుగ్రహించబడెను. ఈ కుమారుడు, అనగా షేతు, హేబెలునకు ప్రతిగా నియమించబడెను. ఆదాము ద్వారా వచ్చిన కుమారుని ఆమె గుర్తించెను. ఇపుడామె కయీనును గుర్తించదు. ఎందుకనగా అతడు సర్పము మూలముగా జన్మించెను. హేబెలునకు ప్రతిగా మరియొక సంతానము అని ఆమె చెప్పుచున్నది. కయీనుకు హేబెలుకు తేడా యున్నదని ఆమె చెప్పుచున్నది. వారు ఒకే తండ్రికి చెందిన వారయినచో ఆమె తప్పకుండా "ఇంకొంత సంతానము నాకు ఇవ్వబడినదని" చెప్పి యుండును.

నేను పత్రికలలో చదువుచున్న ప్రతి దానిని నమ్మను. కాని అది నిశ్చయంగా ఒక ఆసక్తికరమగు సంగతి. 1963 మార్చి 1 లైఫ్ పత్రికలో మానసిక వేత్తల నివేదికను చూచాను. సరిగ్గా ఇప్పుడు మనం చర్చించుకొన్న విషయములనే వారు వ్రాసిరి. మానసికవేత్తలందరూ ఒకరితో ఒకరు ఏకీభవించరని నేను ఎరుగుదును. కాని ఇక్కడ దానిని చూచిన పాములను గూర్చిన భయము అంతరంగమందుండు మానసిక అభిప్రాయము వలన వచ్చినది కాదు గాని నీవనుకోకుండానే అది వచ్చు చున్నది. అది ఒక సహజమగు భయము. అటువంటి సహజ భయమున్నను జనులు గొరిల్లా లేక సింహము యొక్క గుహల ముందు ఆనందంగా ఎందుకు నిలబడు చున్నారు? కాని వారి యొక్క స్పృహలేని ఆలోచనలు వారిని పాముల వైపుకు చూడకుండా చేయుచున్నవి. ఆ పాముల యొక్క దృశ్యమే స్పృహలేని లైంగికత్వమును ప్రబోధించు చున్నది. దీనిని ప్రజలు ఎన్నో సంవత్సరాల తరబడి చూస్తున్నారు. ఒక తరము తరువాత మరియొక తరము వాటిని చూస్తున్నారు. పాములు ఎప్పుడూ ఆకర్షణకు వ్యతిరేకముగా యుండును. మంచి మరియు చెడు రెండింటికిని పాము ఎల్లపుడు సాదృశ్యముగా యున్నది. అది అనాది కాలము నుండి ఒక ఊహా దృశ్యమగా ముందుకు వచ్చుచునే యున్నది. ఏదెను తోట యొక్క

యున్న వంశావళిలో కయీను పేరు లేదు. కయీను గాని ఆదాము కుమారుడయినచో ఎక్కడో ఒక చోట ఈ విధంగా చెప్పబడి యుండును. ''ఆదాము కుమారుడగు కయీను. దేవుని కుమారుడగు ఆదాము'' అని చెప్పబడి యుండెడిది. ఆ విధంగా అక్కడ చెప్పబడలేదు. ఎందుకనగా ఆ విధంగా చెప్పను వీలుపడదు.

బైబిలు పండితులు రెండు వంశముల మానవులను గూర్చి పూర్వము చెప్పిరి. ఒకటి దేవుని యొక్క వరుస. దానిని షేతులో కనుగొందుము. మరియొకటి భక్తి హీన వరుస. అది కయీను ద్వారా కనుగొనబడినది. ఇది వింతగా నుండును గాని అది నిజము. కయీను ఎందువలన అటువంటి వానిగా యుండెనో ఈ పండితులు ఎన్నడూ చెప్పలేదు. హేబెలు మరియు షేతు ఆత్మ సంబంధులు గాను, దేవుని వరుసలోను యుండిరి గదా? కయీను కూడా ఆత్మ సంబంధిగానే నిజంగా యుండ వలెను. హేబెలు కొద్ది తక్కువ ఆత్మ సంబంధిగా యుండవలెను. షేతు ఇంకా తక్కువగాను, ఆలాగు రాను రాను తగ్గిపోవు చుండవలెను. ఎందుకనగా ఒక తరము కంటె ఆ తరువాత తరము దేవుని నుండి దూరమగుట పరిపాటి. కాని కయీను అందరి కంటె దుష్టునిగా యున్నాడు. దేవునిని మరియు వాక్యమును కఠినముగా ఎదిరించిన వాడు.

ఇపుడు దానిని తెలిసికొనుడి. వాక్యము పదములతో ఎన్నడూ ఆడుకొనదు. నమోదయిన దానిని అభిషేకించబడిన నేత్రములు చూడవలెను. అది ఒక ఉద్దేశ్యము చొప్పుననే అక్కడున్నది. ఆ వాక్యము ఇట్లు చెప్పుచున్నది. ఆదికాండము 3:20. ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు పెట్టెను. ఏలయనగా ఆమె జీవము గల ప్రతి వానికిని తల్లి. కాని ఆదాము జీవము గల ప్రతివానికిని తండ్రి అని ఎక్కడనూ వాక్యములో లేదు. ఆదికాండము 3:20 లో ఆమె జీవము గల ప్రతి వానికిని తల్లి అని యున్నది గాని ఆదామును గూర్చి ఎందుకు చెప్పలేదు? అది యధార్థము. హవ్వ జీవము గల ప్రతి వానికిని తల్లి. కాని ఆదాము జీవము గల ప్రతి వానికిని తండ్రి కాడు.

ఆదికాండము 4:1. చూడండి. ''యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాను.'' ఆమె కయీనును కనినందుకు ఆదాముకు పితృత్వమును



కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్నబుచ్చుకొనగా; యెహోవా – నీ తమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడని, కయీనును అడుగగా, అతడు – నేనెరుగను. నా తమ్మునికి నేను కావలివాడనా? అనెను. అందుకు కయీను – నా దోష శిక్ష నేను భరింపలేనంత గొప్పది. నేడు ఈ ప్రదేశము నుండి నన్ను వెళ్ళగొట్టితివి. నీ సన్నిధికి రాకుండా వెలివేయబడి దిగులుపడుచు భూమి మీద దేశ దిమ్మరినై యుందును. కావున నన్ను కొనుగొను వాడెవడో వాడు నన్ను చంపునని యెహోవాతో అనెను.''

కయీను, హేబెలు మరియు షేతుల యొక్క పుట్టుకను గురించి దేవుని లేఖనము ఏమి చెప్పుచున్నదనగా చూడండి. ఆదికాండము 4:1. ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని – యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను. తరువాత ఆమె అతని తమ్ముడగు హేబెలును కనెను. ఆదికాండము 4:25. ఆదాము మరల తన భార్యను కూడినప్పుడు ఆమె కుమారుని కని కయీను చంపిన హేబెలునకు ప్రతిగా దేవుడు నాకు మరియొక సంతానమును నియమించెననుకొని అతనికి షేతు అను పేరు పెట్టెను. చూడండి. ఆదాము యొక్క శరీర సంబంధమగు జ్ఞానపు రెండు క్రియల వలన ముగ్గురు కుమారులు జన్మించిరి. బైబిలు, దేవుని యొక్క పరిపూర్ణ మరియు ఖచ్చితమగు వాక్యమై యున్నది. గనుక ఇది తప్పు కాదు గాని మనకొక కనువిప్పు కలుగజేయుచున్నది. ఆదాము యొక్క రెండు క్రియల వలన ముగ్గురు కుమారులు జన్మించిరి. ఆ ముగ్గురిలో ఒకడు ఆదాము యొక్క కుమారుడు కాడని మీరు తెలిసికొనగలరు. దేవుడు దానిని మనకు చూపించుటకై అక్షరాలా దానిని రుజువు చేసెను. ఈ సంగతి యొక్క సత్యమును గమనించుడి. హవ్వ యొక్క గర్భములో ఇద్దరు కుమారులుండిరి. (కవలలు) వారు వేర్వేరు సంయోగముల వలన రూపొందిన వారు. ఆమె కవలలను మోయుచున్నది. హేబెలు కంటె కొద్ది ముందుగా కయీను పుట్టెను. మరల ఆ కవలలను చూడుడి. అన్ని సమయముల వలెనే ఖచ్చితముగా మాదిరియై యున్నది. ఇది సాధ్యము కాదని అనుకొనుచున్న వారు, వైద్య అధ్యాయములను పరీక్షించండి. అనేక స్థితులు దాఖలయినవి. వేర్వేరు

సంయోగముల వలన కవలలను కనిన వారిని గూర్చి చెప్పబడినది. కొన్ని దినముల తేడాతో ఈ అండములు ఫలదీకరణము చెంది యున్నవి. అంత మాత్రమే కాదు. ఆ కవలల యొక్క తండ్రులు వేరువేరుగా ఉన్నారని చెప్పబడెను. ఈ మధ్యనే ప్రపంచ మంతయూ ఒక సంఘటన మారు మ్రోగినది. ఒక నార్వే దేశపు తల్లి తన భర్తకు కుట్టు పనిలో సహాయపడు చున్నది. ఆమె తన కొరకును, తన కవల పిల్లల కొరకును పాటు పడుచున్నది. ఆ పిల్లలలో ఒకడు నలుపు, ఒకరు తెలుపు జాతి వారుగా ఉండిరి. ఆమె తనకు ఒక నీగ్రో ప్రేమికుడున్నట్లు ఒప్పుకొనినది. ఆ ఇద్దరి గర్భధారణ దాదాపు మూడు వారముల వ్యవధిలో జరిగి యున్నది. టెక్సాస్‌లోని బ్యూమావుంట్‌లో 1963 సంవత్సరమందు ఒక కేసు నమోదయినది. అక్కడ కూడా ఇద్దరే జన్మించిరి. ఆ గర్భధారణలు చాలా దినముల ఎడములో జరిగినవి. ఒక బిడ్డను కను సమయములో ఆ తల్లి దాదాపు మరణము నుండి బయట పడినది.

ఇదెందుకు ఈలాగు జరిగియున్నది? సర్పము యొక్క సంతానము, ఈ విధముగా ఎందుకు రావలసి యున్నది? మానవుడు దేవుని కొరకు సృజింపబడెను. మానవుడు దేవునికి ఆలయముగా ఉండవలసి యున్నాడు. దేవుడు పరిశుద్ధాత్మ విశ్రాంతి తీసికొను స్థలము, మానవుడే. అదే ఆలయము. అపో. కా 7:46-51 "అతడు దేవుని దయ పొంది యాకోబు యొక్క దేవుని నివాస స్థలము కట్టగోరెను. అయితే సొలొమోను ఆయన కొరకు మందిరము కట్టించెను. అయినను – ఆకాశము నా సింహాసనము. భూమి నా పాద పీఠము. మీరు నా కొరకు ఏలాటి మందిరము కట్టుదురు? నా విశ్రాంతి స్థలమేది? ఇవన్నియూ నా హస్తకృతములు కావా? అని ప్రభువు చెప్పుచున్నాడు అని ప్రవక్త పలికిన ప్రకారము సర్వోన్నతుడు హస్త కృతాలయములలో నివసింపడు. ముష్కరులారా, హృదయములను, చెవులను, దేవుని వాక్యమునకు లోబరచనొల్లని వారలారా, మీ పితరుల వలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించు చున్నారు." సాతాను దీనినంతటిని ఎరుగును. దేవుని వలె వాడు కూడా మానవునిలో నివాసము చేయగోరెను. కాని దానిని దేవుడు తన మట్టుకు మాత్రమే భద్రపరచుకొనెను. సాతాను దానిని చేయలేదు. దేవుడు మాత్రమే శరీరమందు ప్రత్యక్షమాయెను. సాతాను దానిని చేయజాలడు. చేయలేడు.



జీవించు చున్న యెడల ఆమె వ్యభిచారిణి యనబడును. ఆమెకు ఇక పెండ్లి లేదు. ఆమె భర్త ఆమెను తిరిగి స్వీకరించడు. అది మోషే ధర్మ శాస్త్రములో ఎంత నిజముగా యున్నదో అంతే నిజముగా ఏదెను తోటలోను యుండినది. వాక్యము మారదు. ఆదాము ఆమెను తిరిగి చేర్చుకొనెను. తాను చేయుచున్నది ఏమిటో ఆదాముకు బాగుగా తెలియును. అయినా గాని దానిని చేసెను. ఆమె అతనిలో భాగమై యున్నందున అతడు ఆమె యొక్క బాధ్యతను స్వీకరించుటకు ఇష్టపడెను. అతడామెను తప్పి పోనియ్యలేదు. కాబట్టి హవ్వ అతని వలన గర్భవతి అయ్యెను. ఆమె గర్భవతియగునని అతనికి తెలియును. మానవ జాతికి ఏమి జరుగునో ఖచ్చితంగా అతనికి తెలియును. అతడు హవ్వను ప్రేమించెను. గనుక అతడామెను చేర్చుకొనెను. అందుకొరకు అతడు మానవ జాతినంతటిని పాపమునకు అమ్మి వేసెను.

కావున అక్కడ ఇద్దరు కుమారులు జన్మించిరి. మానవ జాతికి పితరులుగా ఉండబోవు ఆ కుమారుల వలన నేటికిని చెరుపు కలుగుచునే యున్నది. వారిని గూర్చి వాక్యమేమి చెప్పుచున్నదో? చదువుడి. యూదా 14. వ. వ. ఆదాము నుండి ఏడవ వాడగు హనోకు కూడా ప్రవచించెను. హనోకు వంశావళిని ఆది కాండము 5. వ. అధ్యాయములో యున్నది. ఆ వంశావళి ఈ విధంగా యున్నది : 1. ఆదాము. 2. షేతు. 3. ఎనోషు. 4. కేయినాను. 5. మహలియేలు. 6. జెరెదు. 7. హనోకు. కయీనును అందులో చేర్చక పోవుట చూడండి. ఆదాము యొక్క సంతతి షేతు నుండి వచ్చు చున్నది. కయీను గాని ఆదాము యొక్క కుమారుడైనచో జ్యేష్ఠత్వపు హక్కును కయీనుకు ఇచ్చి యుండెడి వాడు. అతడు వంశావళిలో చేర్చబడి యుండును. ఆదికాండము 5:3 లో చెప్పబడిన దానిని కూడా తప్పకుండా జాగ్రత్తగా గమనించ వలెను. "ఆదాము నూట ముప్పది ఏండ్లు బ్రదికి తన పోలికగా తన స్వరూపమున కుమారుని కని అతనికి షేతు అను పేరు పెట్టెను." కయీను ఆదాము యొక్క పోలికలో ఉన్నట్లు ఎక్కడనూ చెప్పబడలేదు. అతడు ఆదాము కుమారుడయినచో ఆక్రమములో ఉండి ఉండును. ఎందుకనగా ప్రతుత్పత్తిని గూర్చిన చట్టము ఒకటున్నది. అదేమనగా ప్రతి జాతి తన తన జాతినే తిరిగి పుట్టించును. ఆ వాస్తవమును మీరు గమనించుడి. ఆదికాండము మరియు లూకా రెండింటిలోను

జాలదు. క్రీస్తు అయితే మానవ శరీరమును ధరించి పడిపోయిన దానిని తిరిగి లేపును. కాని అక్కడ ఒక సర్ప మున్నది. మానవునికి దగ్గర పోలికలో యున్నది. సాతాను ఆ మృగము లోనికి ప్రవేశించగలదు. ఆ మృగము ద్వారా మానవ శరీరము లోనికి ప్రవేశించ గలదు. ఆ విధముగా పతనమును తీసికొని వచ్చి, తనను మానవ జాతిలోనికి తెచ్చుకొన్నది. ఒక రోజున యేసు తనను మానవ జాతిలోనికి ప్రవేశింప చేసికొనెను. మానవ దేహము లోనికి ఆయన వచ్చెను. ఆయన పునరుద్ధానుడు అయ్యెను. ఆయన యొక్క మహిమ శరీరము వంటి శరీరములను మనకు అనుగ్రహించెను. ఆ విధముగా దేవుడు తన కార్యమును చేసెను. ఏదెను తోటలో ఆయన ముందు నిర్ణయపు సంకల్పము అదే. దేవుని ఉద్దేశ్యమునకు అవసరమయిన దానిని సాతాను తీసికొని వచ్చెను. ఆ కారణము చేతనే తోటలోని జీవ వృక్షము యొద్దకు మానవుడు సమీపించజాలడు. నిశ్చయంగా ఇది జరుగని కార్యము. అది సమయము కాదు. ఒక జంతువు (జంతువు వల్లనే పతనము సంభవించెను గదా? అందుకని జంతువునే వధించెను) యొక్క రక్తమును చిందించుట ద్వారా దేవుడు మరల మానవునితో సహవాసము కలిగి యుండెను. దేవుడు శరీరధారిగా వచ్చు ఒక కాలము రావలసి యుండెను. ఆయన ఆ విధముగా తనను తగ్గించుకొనుట ద్వారా పడిపోయిన మానవుని తిరిగి లేపుట ద్వారా నిత్య జీవములో మానవుడు పాలు పొందగలిగెను. దీనిని ఒక్కసారి నీవు చూచినపుడు నీవు సర్ప సంతానమును అర్థము చేసికొన గలవు. హవ్వ తినినది ఆపిలు పండు కాదని మీరు గ్రహించ గలరు. విత్తనమును సంకరము చేయుట వలన మానవుని స్థానము పడిపోయినది.

ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చినపుడు మరియొక ప్రశ్న తల ఎత్తునని నాకు తెలియును. జనులు నన్ను అడుగుచుందురు. "ఆ విధముగా హవ్వపడి పోయినచో ఆదాము ఏమి చేసెను? ఎందుకనగా దేవుడు ఆదామును నిందించు చున్నాడు గదా?" అది చిన్న ప్రశ్న. దేవుని యొక్క వాక్యము పరలోకమందు సదా స్థిర పరచబడి యున్నది. ఒక్క నక్షత్ర ధూళి తయారు కాక ముందే ఆ వాక్యము (దేవుని యొక్క ధర్మశాస్త్రము) మన బైబిలులో వ్రాయబడి యున్న ప్రకారమే ఖచ్చితముగా అక్కడుండినది. ఒక స్త్రీ తన భర్తను విడిచిపెట్టి వేరొక పురుషునితో



సృజనాత్మక శక్తి వానికి లేదు. సాతాను తాను కోరుకొనిన దానిని నెరవేర్చుకొనుటకు ఒకే ఒక మార్గమున్నది. అదేమనగా సాతాను ఏదెను తోటలోని సర్పములో ప్రవేశించుట. గదరేనీయుల యొద్ద పందులలో అది ప్రవేశించినది. దేవుడు జంతువులలో ప్రవేశించడు. కాని సాతాను వాటిలో ప్రవేశించి తన లక్ష్యమును నెరవేర్చుకొనగలదు. దేవుడు మరియ ద్వారా వచ్చినట్లుగా సాతాను హవ్వ ద్వారా ప్రత్యక్షంగా సంతానమును కనజాలడు. కాబట్టి వాడు సర్పములో ప్రవేశించెను. ఆ తరువాత హవ్వను మోసము చేసెను. ఆమెను వాడు చెరిచినందున సాతానుకు ప్రతినిధి జన్మించెను. సాతాను యొక్క దయ్యపు లక్షణములను కయీను నిండుగా కలిగి యుండెను. సర్పము యొక్క జంతు లక్షణములను అతడు కలిగి యుండెను. (శరీర సంబంధమగు, కామోద్రేకమును) కయీను ఆ దుష్టుని సంబంధియని పరిశుద్ధాత్మ చెప్పుటలో ఆశ్చర్యము లేదు. అతడు ఆ సంబంధియే.

ఒక ప్రత్యేకమగు కొంత రుజువు యొద్దకు వెళ్ళగోరు చున్నాను. మానవునికి మరియు జంతువునకు మధ్య ఒక ఖచ్చితమగు అవినాభావ సంబంధ మున్నట్లు రుజువున్నది. ఒక ప్రకృతి సంబంధమైనది. జన్మించని ప్ల్యూటస్ నుండి ఎంబ్రియో సెల్స్‌ను తీసి మానవునికి ఎక్కించగలరని మీరెరుగుదురా? ఆ థైరాయిడ్ సెల్సు తిన్నగా మానవ థైరాయిడ్ లోనికి వెళ్ళును. మూత్రపిండముల సెల్సు తిన్నగా మానవ మూత్ర పిండముల లోనికి వెళ్ళును. ఇదెంత బుద్ధిహీనతయో మీరు గ్రహించారా? ఆ జంతు కణములను సరయిన చోటు లోనికి ఒక జ్ఞానము నడిపించు చున్నది. ఆ జ్ఞానము ఆ కణములను అంగీకరించు చున్నది. వాటిని సరయిన చోటిలో ఖచ్చితంగా ఉంచు చున్నది. మానవునికి మరియు జంతువుకు మధ్య ఒక అవినాభావ సంబంధమున్నది. వారు వాటిని సంయోగము చేసి ప్రత్యుత్పత్తిని జరిగించజాలరు. వారది ప్రయత్నించి చూచిరి, కాని ఏదెను తోటలో ఆ సంయోగము జరిగినది. ఇంకా ఆ రసాయినిక అవినాభావ సంబంధము నిలిచి దీనిని రుజువు చేయు చున్నది. ఎందుకనగా ఏదెను తోటలో సర్పము ఆనాడు జంతువై యుండి మానవునికి దగ్గర పోలికలో యుండెను. దాదాపు మనిషి వలనె యుండెను. సర్పము యొక్క శారీరక లక్షణములను సాతాను ఉపయోగించుకొనినది, దాని ద్వారా హవ్వను మోసము

చేసినది. ఆ తరువాత దేవుడు సర్పము యొక్క రూపమును నాశనము చేసెను. ఏ ఇతర జంతువు కూడా మానవునితో సంయోగము చెందలేదు. కాని ఆ అవినాభావ సంబంధమున్నది.

ఇపుడు మనము ఇంత వరకు వచ్చి, ఈ అంశము మీద మీ ఆలోచనను నేను స్పష్టముగా ఉండునట్లు చేయుటకు ప్రయత్నించు చున్నాము. అపుడు మీరు సర్ప సంతానము యొక్క బోధ ఎంత అవసరమో గ్రహించ గలరు. దానినే నేను చెప్పు యున్నాను. ఏదెను తోట మధ్య రెండు చెట్లున్నవని ప్రారంభములో నేను చెప్పాను. జీవ వృక్షము యేసేయని మరియొక వృక్షము ఖచ్చితంగా సాతానని, ఎందుకనగా ఆ వృక్షము యొక్క ఫలము ఏమిటో మనము చూచాము. ఈ రెండు వృక్షములును మానవునితో సంబంధము కలిగి యున్నట్లు చూచాము. లేని యెడల అవెన్నడునూ అచ్చట ఉండెడివి కావు. దేవుని యొక్క సార్వభౌమిక సంకల్పము మరియు ఉద్ధేశ్యములలో తప్పక వాటికి పాలుండి యుండును. మానవులతో వాటికి సంబంధమున్నది. ఆయనతో మానవులకు సంబంధమున్నది. దేవునిని సర్వజ్ఞాని అని మనము అందుకే పిలచు చున్నాము. ఇంత వరకు ఇది వాస్తవము, కాదా? దానిని వాక్యము బహు ఖచ్చితముగా ముందే స్థాపించి యున్నది. భూమి పునాదులు వేయక ముందే అది రూపింపబడినది. తన యొక్క నిత్య జీవమును మానవులతో పంచుకొనవలెననునదియే దేవుని యొక్క సంకల్పము. ఎఫెసీ 1:4-11 "ఎట్లనగా తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని మనము తన యెదట పరిశుద్ధులమును నిర్ధోషలమునై యండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగి యున్నది. కాలము సంపూర్ణమైనపుడు జరుగ వలసిన ఏర్పాటును బట్టి ఆయన తన దయా సంకల్పము చొప్పున తన చిత్తమును గూర్చిన



మర్మమును మనకు తెలియచేసి మనకు సంపూర్ణమైన జ్ఞాన వివేచన కలుగుటకు ఆ కృపను మన యెడల విస్తరింపచేసెను. ఈ సంకల్పమును బట్టి ఆయన పర లోకములో ఉన్నవే గాని, భూమి మీద ఉన్నవే గాని సమస్తమును క్రీస్తు నందు ఏకముగా సమకూర్చ వలెనని తనలో తాను నిర్ణయించుకొనెను. మరియు క్రీస్తు నందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగ చేయవలెనని దేవుడు తన చిత్త ప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను." ప్రకటన 13:8. "భూనివాసులందరును అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడి యున్న గొర్రెపిల్ల యొక్క జీవగ్రంధమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు ఆ మృగమునకు (సాతానుకు) నమస్కారము చేయుదురు. దేవుడు శరీరధారియై ప్రత్యక్షమాయెను. ఆ జీవము మరి ఏ విధము గాను పంచుకొనబడదు. ఇది ఆయన యొక్క నిత్య మరియు ముందు నిర్ణయపు ఉద్ధేశ్యములో భాగమై యున్నది. ఆయన కృప యొక్క మహిమను స్తుతించుటకు ఇది సంకల్పమై యున్నది. ఇది విమోచన యొక్క పథకము. ఇది రక్షణ యొక్క సంకల్పము. ఇపుడు జాగ్రత్తగా వినండి. దేవుడు రక్షకుడై యున్నాడు. రక్షణ అవసరమగు ఒక మానవునిని ఆయన ముందుగా నిర్ణయించుట ఒక అవసర మాయెను. ఆయనే స్వయంగా దీనికి కారణభూతుడాయెను. ఆయన ఉద్ధేశ్యము నెరవేరినది. ఇది నూరు శాతము నిజము. అందుకు ఎన్నో లేఖనములు సాక్ష్యమిచ్చు చున్నవి. రోమా 11:36 లోని అంశమును ఎత్తి చూపుచున్నవి. "ఆయన మూలము నను ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తము కలిగి యున్నవి. యుగ యుగముల వరకు ఆయనకు మహిమ కలుగును గాక!" మానవుడు నేరుగా వెళ్లి ఏదెను తోట మధ్యలో యున్న జీవ వృక్షములో పాలు పొందజాలడు. ఆ వృక్షము యొక్క నిత్య జీవము మొదట శరీరమును ధరించ వలసి యున్నది. దేవుడు పాపిని రక్షించి అతనిని లేపుటకు ముందుగా పాపియైన వాడు కావలసి యున్నాడు. మానవుడు పడి పోవలెను. ఆ పతనము కూడా సాతాను మూలముగా జరుగ వలెననిన అది కూడా శరీరమును ధరించి పని చేయవలెను. సాతాను కూడా శరీరము ద్వారానే రావలసి యున్నది. కాని సాతాను మానవ శరీరమును ధరించ